క్లుప్తంగా

భక్తిప్రపత్తులతో చండీ హోమం



చండీ హోమం చేస్తున్న వేదపండితులు

వి.కోట: పట్టణంలోని దుర్గానాథ ఆలయంలో మంగళవారం భక్తిప్రపత్తులతో చండీహోమం నిర్వహించారు. ఉదయం ఆలయ వద్ద వేదపండితులు వేదపారాయణం, దుర్గాసప్తశతి పారాయణం చేశారు. అలాగే పూర్ణాహుతి, మహా మంగళహారతి సమర్పించారు. భక్తులను తీర్థప్రసాదాలు వితరణ చేశారు. మండల ప్రజలకేకాక పొరుగు రాష్ట్రాల భక్తులు కూడా అధిక సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అలాగే సాయంత్రం దుర్గ దీప నమస్కారం, సామూహిక దీప పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు.

ప్రజాసేవకులు వైఎస్సార్, జగన్



విజయానందరెడ్డిని ఆశీర్వదిస్తున్న వైఎస్ విమలారెడ్డి, పాస్టర్లు

చిత్తూరు కార్పొరేషన్: నిజమైన ప్రజాసేవకులు దివంగత సీఎం వైఎస్సార్, ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వైఎస్ విమలారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక నాగయ్య కళాక్షేత్రంలో జిల్లా సేవకుల (పాస్టర్లతో) సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విమలారెడ్డి మాట్లాడారు. వచ్చి ఆమె మాట్లాడారు. తండ్రి లాగే అన్ని కులాలు బాగుండాలని జగన్ ఆలోచిస్తున్నారు. కులమతాలకు అతీతంగా సంక్షేమ పాలన అందిస్తున్నారని, పేదల ఆకలి తీర్చి, వారి జీవితంలో వెలుగులు నింపుతున్నారన్నారు. సేవ చేసే వారికి భగవంతుడి కృప ఎప్పుడూ ఉంటుందని, అలాగే సేవ చేస్తున్న వారినే నేతలుగా ఎన్నుకుంటే అందరూ బాగుంటారన్నారు. ఇచ్చిన మాట కోసం ఎంతదూరమైనా ప్రయాణం చేస్తారన్నారు. విజయానందరెడ్డి తనవంతుగా పేదలకు సాయం చేస్తున్నారని, ఆ సేవలే ఆయన క్రమంగా గుర్తింపు, ఫలితం ఇస్తాయని ఆశీర్వదించారు. విజయానందరెడ్డి మాట్లాడుతూ, జగనన్న స్ఫూర్తితోనే తాను పేదలకు సాయం చేస్తున్నానని, తనవంతుగా నియోజకవర్గ వాసులకు అన్నదానం చేస్తున్నానని, వ్యాపారుల కోసం మార్కెట్ గేటు ఎత్తివేయించామని, పాస్టర్లకు బట్టలు, మస్జిదులకు రంజాన్‌తోఫా, జగనన్న పేరు మీద 17 వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు, జగనన్న జన్మదినం సందర్భంగా 55 వేల మహిళలకు బట్టలు పంపిణీ చేసినట్టు తన సేవా కార్యక్రమాల గురించి వివరించారు. చిత్తూరులో వైఎస్సార్‌సీపీ ఆదరణ బాగుందన్నారు. అన్ని వర్గాలతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, క్రిస్టియన్ అభ్యున్నతికి కూడా జగనన్న పాటు పడుతున్నారని ప్రజలు గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తెలుగు క్రిస్టియన్ పాస్టర్లు విజయానందరెడ్డిని, చిత్తూరులో భారీ మెజార్టీతో వైఎస్సార్ సీపీ గెలవాలని ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

ఈ రోజు

మల్లారమ్మ ఆలయ ప్రారంభం

పుంగనూరు: పట్టణంలోని మల్లారమ్మవీధిలో మల్లారమ్మ ఆలయాన్ని బుధవారం ప్రారంభిస్తున్నట్టు ధర్మకర్త కొండప్ప మంగళవారం తెలిపారు. బుధ, గురువారాలలో గణపతి ప్రార్థనతో ప్రారంభమై 22న ఉదయం ప్రాణప్రతిష్ఠ, కలశస్థాపన, మహాకుంభాభిషేకం, మహామంగళహారతి కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు చెప్పారు.

పార్టీ నేతలతో సమావేశం

చౌడేపల్లె: మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్‌లో బుధవారం ఉదయం 10.30 గంటలకు సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నేతలతో సమావేశం నిర్వహిస్తున్నట్టు పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు తెలిపారు.ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలు, నామినేటెడ్ పదవులు పొందిన నాయకులు రావాలన్నారు. ఈనెల 26న సీఎం కుప్పం పర్యటన దృష్ట్యా ఏర్పాట్లపై చర్చించనున్నట్టు చెప్పారు.

మార్కెట్ల వేలం

సదుం: సదుం పంచాయతీ మార్కెట్ల వేలం బుధవారం వేలం నిర్వహించనున్నట్టు పంచాయతీ కార్యదర్శి హసీనా తెలిపారు. వారపు సంత, దినసరి సంత, బస్టాండ్, జంతువధశాల, పూల మార్కెట్, షాపింగ్ కాంప్లెక్స్ హక్కులకు మధ్యాహ్నం 2 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు తెలియజేశారు. ఆసక్తి కలిగిన వారు నిర్ణీత డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనవచ్చని చెప్పారు.

సమీక్ష

సదుం: మండల కేంద్రంలో ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ శ్రేణులతో బుధవారం సమీక్ష నిర్వహించనున్నట్టు జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్‌రెడ్డి, ఎంపీపీ ఎల్లప్ప తెలిపారు. పంచాయతీల వారీగా ముఖ్య నాయకులు సమీక్షిస్తారని, అందరూ హాజరు కావాలని కోరారు.

వలంటీర్లకు సత్కారం

చౌడేపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 10 గంటలకు వలంటీర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీఓ సీ.వెంకటేశు తెలిపారు. ప్రజాప్రతినిధులు, వలంటీర్లు హాజరు కావాలని కోరారు.

బ్రదర్ సిరాజ్ 'సాఫల్యం'

పలమనేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'సాఫల్యం' పేరిట మోటివేటివ్ స్పీకర్ బ్రదర్ సిరాజ్ కార్యక్రమం బుధవారం సాయంత్రం నిర్వహించనున్నారు. దీనికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వెంకటేగౌడ హాజరు కానున్నట్టు ఎమ్మెల్యే కార్యాలయ సిబ్బంది మంగళవారం తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం చూసి ఓటు వేయండి

- నమ్మకద్రోహుల్ని మరోసారి నమ్మి మోసపోకండి
- ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపు
- గోనుమాకులపల్లె పంచాయతీలో జోరుగా ఎన్నికల ప్రచారం
- గ్రామ గ్రామాన ప్రజలు ఘన స్వాగతం



ప్రచార వాహనం నుంచి ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ



వృద్ధురాలి ఆశీస్సులు అందుకుంటున్న ఎమ్మెల్యే

వి.కోట: ''మీకు సంక్షేమ పథకాల లబ్ధి పొంది ఉంటేనే..వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి చేశారని మనస్ఫూర్తిగా భావిస్తేనే ఓటు వేయండి.. నమ్మక ద్రోహులను మరోసారి నమ్మి మోసపోకండి'' అని ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. మంగళవారం మండలంలోని గోనుమాకులపల్లె పంచాయతీలో ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ ఎన్నికల ప్రచారం జోరుగా చేశారు. పంచాయతీ కార్యకర్తలు, నాయకులు, పార్టీ అభిమానులు నూతనోత్సాహంతో స్వాగతం పలికి ఎమ్మెల్యేతోపాటు ఇంటింటా ప్రచారం చేశారు. గోనుమాకులపల్లె, నాగిరెడ్డిపల్లె, చిన్నకృష్ణాపురం, నామాలదండ, తెట్టు, మర్రిమాకులపల్లె, బండపల్లె గ్రామాల్లో గడప గడపకూ ఆయన పర్యటించారు. అన్ని గ్రామాల్లో ప్రజలు మంగళహారతులతో ఆహ్వానించారు. మధ్యాహ్నం గోనుమాకులపల్లెలో ఎన్నికల ప్రచార వాహనం నుంచి ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎమ్మెల్యే వైఎస్సార్ సీపీ ప్రభుత్వ పాలనలో చేసిన అభివృద్ధి, అర్హులకు అందించిన సంక్షేమ పథకాల లబ్ధిని వివరించడంతోపాటు గత టీడీపీ ప్రభుత్వానికి, ప్రస్తుత ప్రభుత్వానికి మధ్య ఉన్న తేడాలను ప్రజలకు తెలియజేశారు. ''అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించిన ప్రభుత్వమేదైనా ఉందంటే అది కేవలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనే .. ఎన్నికల ముందు జగనన్న ప్రజలకు ఏ హామీలిచ్చారో అవి 99 శాతం నెరవేర్చారు.. గతంలో మీ గ్రామాలు ఎలా ఉన్నాయి..? ప్రస్తుతం జగనన్న ప్రభుత్వం వచ్చాక అభివృద్ధితో వాటి రూపురేఖలు ఎలా మారాయో గమనించండి..గత టీడీపీ పాలనలో గ్రామాలకు సరైన రోడ్లు లేవు.. ప్రస్తుతం అన్ని గ్రామాలకు రోడ్లు వేసి రవాణా సౌకర్యాలను మెరుగు పరిచాం...గత ప్రభుత్వాలు 30 ఏళ్లలో చేయని అభివృద్ధిని నాలుగున్నరేళ్లలోనే జగనన్న ప్రభుత్వం చేసి చూపించింది. ఇటు సంక్షేమం, అటు అభివృద్ధి చేస్తూ ముందుకు వెళుతున్నాం.. చంద్రబాబు పాలనలో పింఛన్ల కోసం వదలని పాట్లు పడ్డారు.. అంతేకాదు టీడీపీ నాయకుల జేబుల్లోకి పథకాలు చేరాయి...సామాన్య ప్రజలకు మొండిచెయ్యి చూపారు.. ఇప్పుడు జగనన్న పాలనలో వలంటీర్, సచివాలయ వ్యవస్థ మూలాన అన్ని సంక్షేమ పథకాలు ఇళ్ల వద్దకే చేరుస్తున్నాం.. భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ పాలనే రావాలి..మీరంతా ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలి'' అని ఆయన అభ్యర్థించారు. ఎంపీపీ యువరాజు, వైస్ ఎంపీపీలు డాక్టర్ తమీమ్, లక్షుమన్ రెడ్డి, మండల వైఎస్సార్ సీపీ కన్వీనర్ బాల గురునాథ్, రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ గౌస్, శ్రీరాములురెడ్డి, నాయకులు బాలాజీ, పూలనాగ, కుమార్ రాజా, శశికళ, సయ్యద్ షామీర్, కృష్ణమూర్తి ,అమీష్, వలంటీర్లు, సర్పంచులు పాల్గొన్నారు.

అమ్మవారికి ఇత్తడి వస్తువుల సమర్పణ



ఇత్తడి పాదాలు, గర్భాలయం గడపను అందజేస్తున్న యువకులు

చౌడేపల్లె: పుణ్యక్షేత్రమైన శ్రీ బోయకొండ గంగమ్మకు పుంగనూరు మండలం భీమగానిపల్లెకు చెందిన లోకేష్, పలమనేరుకు చెందిన పవన్ మిత్ర బృందం కలిసి ఇత్తడి వస్తువులను సమర్పించారు. మంగళవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. రూ.60వేలతో అమ్మవారి గర్భాలయం గడప, అమ్మవారి పాదాలను ఇత్తడితో చేయించినట్టు చెప్పారు. పూజల అనంతరం ఆలయ అధికారులు దాతలను సన్మానించి జ్ఞాపిక, తీర్థప్రసాదాలను అందజేశారు.

కళాజాతతో హెచ్ఐవీపై అవగాహన



హెచ్ఐవీ నిర్మూలనపై నిర్వహిస్తున్న కళాజాత

పుంగనూరు: హెచ్ఐవీ/ఎయిడ్స్‌పై కళాజాతతో అవగాహన కల్పించారు. మంగళవారం పట్టణంలోని మార్కెట్ యార్డు, గోకుల్ సర్కిల్, బస్టాండులో జనచైతన్య సంస్థ కళాజాత నిర్వహించింది. పాటలు, గేయాలు, లఘునాటిక ప్రదర్శనలతో హెచ్ఐవీ గురించి తెలియజేశారు. ఆ వ్యాధి ఎలా వస్తుంది? వ్యాధి సంక్రమిస్తే తీసుకోవాల్సిన చికిత్సతోపాటు దాని బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. హెచ్ఐవీ రోగులపై వివక్ష చూపరాదని విజ్ఞప్తి చేశారు. ఏపీఎసీఎస్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు ఐసీటీసీ కౌన్సిలర్ హేమవరలక్ష్మి, ప్రాజెక్టు మేనేజర్ ఓబులేసు తెలిపారు. సిబ్బంది శ్రావణి, నాగమణి, సాదిక్ పాల్గొన్నారు.

హనుమంత వాహనంపై వేణుగోపాలుడి విహారం



వి.కోటలో..



పలమనేరు: శేషవాహనంపై కొలువుదీరిన కాశీవిశ్వేశ్వరుడు

వి.కోట: పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ రుక్మిణీసత్యభామ సమేత వేణుగోపాలుడు హనుమంత వాహనంపై పురవీధుల్లో విహరించారు. ఉదయం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాల అనంతరం ఆలయ అర్చకులు ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి, పల్లకిలో కొలువుదీర్చి, పురవీధుల్లో ఊరేగించారు. రాత్రి హనుమంత వాహనంపై స్వామి వారిని మంగళవాయిద్యాలు నడుమ పట్టణ విహారిస్తూ భక్తులను అనుగ్రహించారు. మహిళలు స్వామి వారికి కర్పూర నీరాజనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ ధర్మకర్త సీతారామయ్య, ఉభయదారులు, భక్తులు పాల్గొన్నారు.

శేష వాహనంపై కాశీవిశ్వేశ్వరుడు

పలమనేరు: పట్టణంలోని శివాలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారు శేష వాహనంపై విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఆలయం వద్ద ప్రత్యేక పూజలు చేసి భక్తులకు ప్రసాదాల వితరణ చేశారు. బుధవారం గజ వాహన సేవ నిర్వహించనున్నట్టు ఆలయ ఈఓ కుమారస్వామి తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వీరభద్ర, సభ్యులు గోపాల్ రెడ్డి, హరీష్ పాల్గొన్నారు.

ఆదియోగి విగ్రహం ఊరేగింపు



నగరంలో ఊరేగిస్తున్న ఆదియోగి విగ్రహం

చిత్తూరు రూరల్: చిత్తూరులో మంగళవారం ఆదియోగి విగ్రహాన్ని ఊరేగించారు. శివరాత్రి మహోత్సవంలో భాగంగా తమిళనాడు కోయంబత్తూరులోని ఆదియోగి విగ్రహాన్ని చిత్తూరుకు ఊరేగింపుగా తీసుకొచ్చారు. ఈ విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. భక్తులకు ఈశా కేంద్ర నిర్వాహకులు స్వామి విభూది ఇచ్చారు.

'గజ' బాధితులకు రూ.25.92 లక్షలు మంజూరు

చిత్తూరు కార్పొరేషన్: ఏనుగుల దాడిలో నష్టపోయిన వారికి చిత్తూరు వెస్ట్, ఈస్ట్ రేంజ్ పరిధిలో రూ.25.92 లక్షలను ప్రభుత్వం విడుదల చేసిందని ఎఫ్ఆర్‌ఓలు బాలకృష్ణారెడ్డి, థామస్ మంగళవారం తెలిపారు. ఈరెండు రేంజ్‌ల పరిధిలో 155.94 ఎకరాల పంట నష్టానికి రూ.8.28 లక్షలు, మూడు జంతువులు మరణించగా రూ.1.98లక్షలు, ముగ్గురు చనిపోగా రూ.15 లక్షలు, గాయపడిన ఒకరికి రూ.1.26 లక్షలను మంజూరు చేశారని వివరించారు. బొప్పున మంజూరు చేశారని వివరించారు. వీటిని త్వరలో బాధిత కుటుంబాలకు ఇవ్వనున్నట్టు చెప్పారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

- కుప్పం కల సాకారం చేసిన సీఎం
- హంద్రీ–నీవా కాలువతో కృష్ణా జలాలు
- చంద్రబాబు పాలనలో కుప్పానికి చేసింది శూన్యం
- ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ విమర్శ



మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప, పక్కన ఎమ్మెల్యే వెంకటేగౌడ

వి.కోట: ఈ నెల 26న కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్యే వెంకటేగౌడ కోరారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వారు ప్రజాప్రతినిధులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సీఎం తన పర్యటనకు సంబంధించి భారీ బహిరంగసభలో పాల్గొంటారని చెప్పారు. కుప్పానికి కృష్ణా జలాలను హంద్రీ–నీవా కాలువతో తెప్పించిన ఘనత సీఎం జగనన్నదేనని, దాదాపు 700 కిలోమీటర్ల దూరంలో ఉన్న కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకువచ్చి దశాబ్దాల కలను సాకారం చేశారన్నారు. దీనికి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ఏకతాటిపై నిలిచి వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ఉందన్నారు. కులమతాలు, పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేసిందని, అలాగే అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలు టీడీపీ పాలనకు, ప్రస్తుత వైఎస్సార్ సీపీ పాలనకు బేరీజు వేసుకుని ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పటికీ ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పానికి కృష్ణా జలాలను తేలేదని ఆరోపణ చేశారు. సమావేశంలో ఎంపీపీ యువరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి మీసేనగారాజు, ఎస్ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్ బాల గురునాథ్, వైస్ ఎంపీపీ డాక్టర్ తమీమ్, నాయకులు అబ్బూఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వివాహిత అనుమానాస్పద మృతి



మాధవి(ఫైల్)

పుంగనూరు: మండలంలోని నల్లగుట్లపల్లెతాండా కు చెందిన శ్రీనివాసుల నాయక్ భార్య మాధవి(27) మంగళవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. క్వారీ గుంతలో శవమై ఉండటాన్ని గ్రామస్తులు గుర్తించారు. పోలీసుల కథనం మేరకు.. నల్లగుట్లపల్లెతండాకు చెందిన శ్రీనివాసులనాయక్‌కు మాధవితో వివాహమైంది. అయితే కొంతకాలంగా శ్రీనివాసులనాయక్ రెండో పెళ్లి చేసుకునేందుకు విడాకులు ఇవ్వాలని మాధవిని వేధిస్తున్నాడు. ఈ నేపథ్యంలో శ్రీనివాసులనాయక్ జీవిత మాధవికి విడాకుల నోటీసు పంపాడు. ఈ విషయమై సోమవారం భార్యాభర్తలిద్దరూ ఘర్షణ పడ్డారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన మాధవి క్వారీ గుంతలో పడి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. మాధవి మృతదేహాన్ని వెలికి తీసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. శ్రీనివాసులనాయక్‌పై వేధింపులు, ఆనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ సీవీ బాలకృష్ణారెడ్డి తెలిపారు. కాగా మాధవికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

అర్జున్ సేవిగా రమణ



కుప్పం రూరల్: కుప్పం అర్బన్ సీఐగా ఎస్వీ రమణ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న అర్బన్ సీఐ శ్రీధర్ బదిలీపై చిత్తూరుకు వెళ్లారు. ఆయన స్థానంలో అనంతపురం డీఐజీ కార్యాలయం నుంచి రమణ బదిలీపై ఇక్కడ చేరారు. ఆయన మాట్లాడుతూ, శాంతి భద్రతల పరిరక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తానని, ఎన్నికల వేళ అందరూ సహకరించాలని కోరారు.

పల్స్‌పోలియోపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి మురళి



పులిచెర్ల: మాట్లాడుతున్న ఎంపీడీఓ సురేష్‌బాబు

పెద్దపంజాణి: స్థానిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పల్స్‌పోలియో మండల టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం నిర్వహించారు. మార్చి 3, 4, 5వ తేదీల్లో నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమం విజయవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. వైద్యాధికారి టీ.మురళి మాట్లాడుతూ, మండలంలోని రాయలపేట, పెద్దపంజాణి ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఐదేళ్లలోపు 5,995 పిల్లలు ఉన్నారని, వీరందరికీ వందశాతం పోలియో చుక్కలు వేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ రహీం, తహసీల్దార్ నాగేంద్ర, ఎంఈఓ గోపాల్ రెడ్డి, తులసీరాం, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పల్స్‌పోలియోపై సమీక్ష

పులిచెర్ల(కల్లూరు): పల్స్‌పోలియోపై మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీడీఓ సురేష్‌బాబు అధ్యక్షతన సంబంధిత అధికారులతో సమీక్షించారు. మార్చి 3, 4, 5 తేదీలలో మండల వ్యాప్తంగా ఐదేళ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయాలని, అధికారులందరూ సమన్వయంతో దీనిని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ జానకీరావు, డాక్టర్ షమీమ్, డాక్టర్ ఎల్లయ్య, ఎంఈఓ తాతయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవ బుక్‌లెట్ల ఆవిష్కరణ

తిరుపతి(అలిపిరి): శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో ఫిబ్రవరి 29 నుంచి మార్చి 8వ తేదీ వరకు నిర్వహించనున్న వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించి బుక్‌లెట్లను టీటీడీ దర్శకర్తల మండలి అధ్యక్షుడు భూమన కరుణాకర రెడ్డి తిరుపతిలోని శ్రీ పద్మావతి విశ్రాంతి గృహంలో మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. ఫిబ్రవరి 28న సాయంత్రం అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయి. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు, రాత్రి 7 నుంచి 8 గంటల వరకు వాహనసేవలు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా ఫిబ్రవరి 29న ధ్వజారోహణం(మీనలగ్నం), మార్చి 4న గరుడ వాహనం, మార్చి 5న స్వర్ణరథం, మార్చి 7న రథోత్సవం, మార్చి 8న చక్రస్నానం నిర్వహిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ జేఈఓ వీరబ్రహ్మం, ఎఫ్ఏసీఏఓ బాలాజీ, సీఈ నాగేశ్వరరావు, డీఎఫ్ఓ శ్రీనివాసులు, టీటీడీ బోర్డు సభ్యులు, ఆలయ ప్రత్యేక శ్రేణి డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, రవాణా జీఎం శేషారెడ్డి, డిప్యూటీ ఈఓ శివప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలకు కుటుంబ సభ్యుల్లా వలంటీర్ల సేవ



హాజరైన మున్సిపల్ వలంటీర్లు



సన్మానం అందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే వెంకటేగౌడ

- నాటి జన్మభూమి కమిటీలకు.. ఇప్పటి వలంటీర్లకు తేడా చూడండి
- 'వలంటీర్లకు వందనం'లో ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఏ సంక్షేమ పథకాలు కావాలన్నా జన్మభూమి కమిటీల సిఫారసులు లేనిదే చేసేవారు కాదని, తమ ప్రభుత్వ పాలనలో ఎలాంటి సిఫార్సులతో పని లేకుండా అర్హులందరికీ ఇళ్ల వద్దకే పథకాల ఫలాలు ఇస్తున్నామనేది ప్రజలు గుర్తెరగాలని ఎమ్మెల్యే వెంకటేగౌడ విజ్ఞప్తి చేశారు. కుటుంబ సభ్యుల్లా సేవలు చేస్తున్న వలంటీర్ల సేవలను గుర్తిస్తూ గా సేవలు అందిస్తుండడం చూసి టీడీపీ శ్రేణులు జీర్ణించుకోలేక, ఈ వ్యవస్థపై కూడా దుష్ప్రచారం చేశాయని మండిపడ్డారు. మంగళవారం స్థానిక మున్సిపాలిటీలో మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి అధ్యక్షతన వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ఇద్దరు వజ్ర, ఐదుగురు రత్న, మిగిలిన వారికి సేవా రత్న పురస్కారాలను ప్రదానం చేసి మాట్లాడారు. ప్రజలకు– ప్రభుత్వానికి నడుమ వారధిగా వలంటీర్లు క్రియాశీలకంగా మారారన్నారు. నెల మొదటి రోజే పింఛనుదారుల ఇంటికెళ్లి, పింఛన్లు ఇస్తున్న ఘనత తమ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వలంటీర్ల వ్యవస్థతో తమకెంతో మేలు కలిగిందని ప్రజలు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తితో వలంటీర్లు ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ సంపత్‌కుమార్, హేమంత్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు రహీంఖాన్, రవి, పట్టణ కన్వీనర్ జాఫర్, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

గుడుపల్లె: చంద్రబాబునాయుడు అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వారంటూ రెండు కుటుంబాలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు భార్య భువనేశ్వరి రూ.3 లక్షల చొప్పున ఆర్థిక సాయం చేశారు. మంగళవారం మండలంలోని కొడతనపల్లె కు చెందిన వెంకటేశు, యామగానిపల్లెకు చెందిన శ్రీనివాసులు కుటుంబాలను పరామర్శించి చెక్కులను అందజేశారు. వారి పిల్లలకు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా చదివిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గుడుపల్లె రైల్వే స్టేషన్ క్రాస్‌లో అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం మల్లప్పకొండపై మల్లేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఇదిలా ఉండగా వెంకటేశు, శ్రీనివాసులు ఇద్దరూ అనారోగ్యంతోనే మృతి చెందారు. అయితే టీడీపీ నాయకులు వారిద్దరూ చంద్రబాబు అరెస్ట్ వల్లే చనిపోయారని ప్రచారం చేసి ఆ మృతుల ఖాతాలో వేశారు.



చెక్కులను అందజేస్తున్న భువనేశ్వరి